# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

శుక్రవారం 27-06-2025 పేజీలు : 8




# మెరుగైన వైద్య సేవలను అందించాలి

**- జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ - పోచమ్మ కుంటలో ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి జూన్ 26, (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ పోచమ్మ కుంటలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని ఓపి విభాగం, వ్యాక్సిన్ రూమ్, ఆపరేషన్ థియేటర్, ఫార్మసీ, ల్యాబ్ ని కలెక్టర్ పరిశీలించి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేశారు. ప్రతిరోజు ఎంతమంది ఓపి సేవలకు వస్తుంటారని వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు.

**మిగతా 7లో...**

# ఆశావహుల్లో సందిగ్ధం

**హైకోర్టు ఆదేశాలతో ఎన్నికల పండుగపై క్లారిటీ వచ్చింది. మరో మూడు నెలల్లో ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసే విధంగా హైకోర్టు తీర్పునివ్వడంతో రాజన్న సిరిసిల్ల జిల్లాలో స్థానిక ఎన్నికలపై ప్రధాన పార్టీల్లో కదలిక మొదలైంది. ఎన్నికల్లో తమ బలాన్ని చాటుకోవడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు సన్నద్ధమవుతున్నాయి. ఆశావహుల్లో మాత్రం స్థానిక ఎన్నికల్లో పంచాయతీ, పరిషత్‌లకు సంబంధించి ఏ ఎన్నికలను ముందు నిర్వహిస్తారనే సందిగ్ధం ఏర్పడింది.**




**వరంగల్ జూన్ 26 :** హైకోర్టు ఆదేశాలతో ఎన్నికల పండుగపై క్లారిటీ వచ్చింది. మరో మూడు నెలల్లో ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసే విధంగా హైకోర్టు తీర్పునివ్వడంతో జిల్లాలో స్థానిక ఎన్నికలపై ప్రధాన పార్టీల్లో కదలిక మొదలైంది. ఎన్నికల్లో తమ బలాన్ని చాటుకోవడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు సన్నద్ధమవుతున్నాయి. ఆశావహుల్లో మాత్రం స్థానిక ఎన్నికల్లో పంచాయతీ, పరిషత్‌లకు సంబంధించి ఏ ఎన్నికలను ముందు నిర్వహిస్తారనే సందిగ్ధం ఏర్పడింది. గ్రామపంచాయతీ ఎన్నికలను మూడు నెలల్లో పూర్తిచేయాలని హైకోర్టు ఆదేశాలు ఉండడంతో ప్రభుత్వం ఆ దిశగా ముందుకు వెళ్లితే పరిషత్ ఎన్నికలు మరింత ఆలస్యమయ్యే అవకాశం ఉంది. గతంలో ప్రభుత్వం పరిషత్ ఎన్నికలు ముందు నిర్వహించే విధంగా సన్నాహాలు మొదలుపెట్టింది. అధికారులు, సిబ్బందికి ఎన్నికలపై శిక్షణ కూడా ఇచ్చారు. బ్యాలెట్ పేపర్లు, ఓటర్ జాబితాలను సిద్ధం చేశారు. కానీ కులగణన ప్రక్రియతో నిలిచిపోయింది.

గ్రామపంచాయతీ పాలకవర్గాల గడువు ముగిసి 18 నెలలు, జడ్పీటీసీ, ఎంపీటీసీ పదవీ కాలం ముగిసి సంవత్సరం గడిచిపోయింది. ప్రస్తుతం ప్రభుత్వం ఏ ఎన్నికల వైపు ముందడుగు వేస్తుందనే దానిపై ఆశావహుల్లో ఆసక్తి నెలకొంది.

**ఎన్నికలకు అధికార యంత్రాంగం సిద్ధం**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో గ్రామపంచాయతీ సర్పంచులు, వార్డు సభ్యులు, జడ్పీటీసీలు ఎంపీటీసీల ఎన్నికల్లో దేనికి ముందు నోటిఫికేషన్ వచ్చినా నిర్వహించడానికి జిల్లా అధికార యంత్రాంగం సిద్ధంగా ఉంది. గతంలోనే గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఓటరు జాబితాలు, గుర్తులు బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు సైతం సిద్ధం చేశారు. సిబ్బందిని గుర్తించి వివరాలు ఎన్నికల కమిషన్‌కు పంపించారు. దీంతో పాటు ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లు పూర్తిచేశారు. జిల్లాలో 260 సర్పంచులు, 2268 వార్డు సభ్యులు, 12 జడ్పీటీసీలు, 123 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో 3,46,259 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 1,67,686 మంది, మహిళలు 1,78,553 మంది ఉన్నారు. జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ బలాన్ని చాటుకునే విధంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు దృష్టి పెట్టాయి.



# ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చూడాలి

**- నగర మేయర్ గుండు సుధారాణి**

**- కమిషనర్ తో కలసి మెప్మా విభాగానికి చెందిన పథకాల అమలుపై సమీక్ష**

**వరంగల్ సిటీ, జూన్26 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చూడాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్‌లో మెప్మాకు చెందిన కమ్యూనిటీ ఆర్గనైజర్(సిఓ)లతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్‌తో కలిసి సమీక్షించారు.

**మిగతా 4లో...**




8 లో..

# రైతులు అభివృద్ధి చెందినప్పుడే

# దేశం అభివృద్ధి

**పరకాల ఎమ్మెల్యే రేవూరి**

## మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలి వృధాగా పోతున్న నీరు

వరంగల్ తూర్పు జూన్ 26 ప్రజాజ్యోతిః వరంగల్ తూర్పు నియోజకవర్గం ఖిలా వరంగల్ ఫోర్ట్ రోడ్ లో ప్రధాన రహదారి ప్రక్కన మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలి మంచి నీరు గత కొన్ని రోజులుగా వృధాగా పోతున్న పట్టించు కొని అధికారులు ఇప్పటికయినా స్పందించి మరమ్మతు చేపించాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.



## యువత క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని అలవర్చుకోవాలి

**ప్రిన్సిపాల్ ఏ. రమణారావు.**



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి , జూన్ 26ః**
యువత క్రమశిక్షణతో విలువలతో కూడిన జీవన విధానాన్ని అలవర్చుకోవడం ద్వారా ఉన్నత స్థాయిని అవరోధించవచ్చని భూపాల్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ రమణారావు తెలియజేశారు. అంతర్జాతీయ మాదకద్వాల వ్యతిరేక దినోత్సవంను పురస్కరించుకొని కళాశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ప్రిన్సిపాల్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ మారకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించి యువత చెడు అలవాట్లకు వ్యతిరేకంగా అవగాహన కల్పించాల్సిన బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు ప్రసంగిస్తూ వర్తమాన కాలంలో యువతపై చెడు అలవాట్ల ప్రభావం ఎలా ఉంటుందో వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పద్య రచన వంటి పోటీలలో గెలిచిన విద్యార్థులకు బంగారు వెండి కాంస్య పథకాలతో పాటు సర్టిఫికెట్స్ ను ప్రధానం చేశారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులచే మారకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రుక్సానా చంద్రకళ డాక్టర్ కుమారస్వామి డాక్టర్ కాత్య డాక్టర్ హైమావతి రామచంద్రం శ్రీధర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## యువత మాదకద్రవ్యాలకు దూరంగాఉండాలి

**తొర్రూరు డీఎస్పి క్రిష్ణకిషోర్**

**తొర్రూరు, జూన్ 26 ( ప్రజా జ్యోతి )ః**యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని తొర్రూరు డీఎస్పి క్రిష్ణకిషోర్ అన్నారు. ప్రపంచ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పోలీస్ శాఖ, చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం ల ఆధ్వర్యంలో గురువారం డివిజన్ కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి బస్టాండ్ వరకు పాఠశాలల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాల గురించి డీఎస్పీ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వాడకంతో మానసిక, శారీరక అనారోగ్య సమస్యలు తలెత్తి ప్రాణహాని జరిగే అవకాశముందన్నారు. మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలన్నారు. యువత మత్తు పదార్థాలు పొగాకు, గంజాయి, హెరాయిన్, కొకైన్ వంటి మత్తు పదార్థాలకు బానిసలు కావద్దన్నారు. వీటి వినియోగం వల్ల ఉజ్వల భవిష్య త్ చిన్నాభిన్నం కావడంతో పాటు సమాజంలో అభాసుపాలు అవుతారన్నారు. అలాగే మత్తుపదార్థాల వినియోగం, అక్రమ రవాణాకు దూరంగా ఉండాలని సూచించారు. మత్తుపదార్థాల నిర్మూలన ప్రతీ ఒక్కరి బాధ్యత అని, ఎవరైనా మత్తు పదార్థాలు వాడితే 100, 1908 నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జిల్లా అధ్యక్షులు దొనికెన కుమారస్వామి, సిఐ గణేష్, ఎస్సైలు ఉపేందర్, రాంజీ నాయక్, రమేష్, క్రాంతి కుమార్, పోలీస్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.



# మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

**- ఎసిపి బి నందిరాం**

**- ఎల్ బి కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మాదకద్రవ్యాల నివారణ వ్యతిరేఖ దినోత్సవం**

**వరంగల్ సిటీ,జూన్ 26(ప్రజాజ్యోతి):**
నగరంలోని ములుగు రోడ్డు వద్ద గల లాల్ బహదూర్(ఎల్ బి) కళాశాలలో అంతర్జాతీయ డ్రగ్స్ నివారణ వ్యతిరేక దినోత్సవంను గురువారం ఘనంగా నిర్వహించారు. ఇంటర్ మరియు ఎన్ సి సి, (10 టి) బెటాలియన్ సంయుక్తంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ డి హెచ్ రావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి వరంగల్ ఏసిపి బి నందిరాం నాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నందిరాం నాయక్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వలన విలువైన జీవితాలు నాశనం అవుతాయన్నారు. మత్తు పదార్థాలకు అలవాటు పడిన, రవాణా చేసిన, నిల్వచేసిన, అలాంటి వ్యక్తులతో స్నేహం చేసిన, నేరస్తులుగా పరిగణించబడితే భవిష్యత్తులో 20 సంవత్సరాలు జైలు శిక్ష పడుతుందని, బెయిల్ కూడా రాదని అన్నారు. గంజాయి, గుట్కా, నల్ల మందు, డ్రగ్స్, ఆల్కహాలు వంటి వాటికి విద్యార్థులు దూరంగా ఉండాలని, వాటికి అలవాటు పడితే మనిషి విచక్షణ కోల్పోయి క్రూరంగా ప్రవర్తిస్తారని, మనిషి ఒత్తిడికి గురై కనపడని భావోద్వేగానికి జీవితంలో కష్టాలకు గురవుతారని పేర్కొన్నారు. మట్టెవాడ సిఐ టి గోపి మాట్లాడుతూ మాదకద్రవ్యాలు వాడకం వల్ల అనేక అనారోగ్య సమస్యలు ఏర్పడి జీవితం విచ్ఛిన్నం అవుతుందని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు వీటివల్ల తమ విలువైన భవిష్యత్తును కోల్పోతారని, అందువల్ల విద్యార్థులు వీటికి దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం డ్రగ్స్ కు దూరంగా ఉంటామని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కళాశాల నుండి ములుగు రోడ్డు జంక్షన్ వరకు మరియు కెఎంసి క్రాస్ రోడ్ నుంచి కళాశాల వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె రాజేందర్ రెడ్డి, కెప్టెన్ డాక్టర్ ఎం సదానందం, మట్వాడ సబ్ ఇన్స్పెక్టర్ శివకృష్ణ, మధుకర్ రావు, డాక్టర్ రాఘవేందర్ రెడ్డి, శ్రీనివాస్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# కందికట్ల కోమురమ్మ కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**రాయపర్తి , జూన్ 26, ప్రజా జ్యోతిః**
పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ,టి పి సి సి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ల ఆదేశాల మేరకు గురువారం కొత్తూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామం లోనిరుపేద కుటుంబనికి చెందిన కందికట్ల కొమురమ్మ కొద్దీ రోజుల క్రితం అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించికాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఇట్టి కార్యక్రమంలోపాల్గొన్నకాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కందికట్ల యాకయ్యముఖ్య నాయకులుకందికట్ల సంతోష్ (ఆరోగ్యశ్రీ)కందికట్ల కొమురయ్యచిర్ర బాబుదొమ్మటి కుమారస్వామిఅంబటి కుమారస్వామినాలం రవి మాజీ ఎంపీటీసీబోనగిరి సంపత్ తాణికొండ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాటినం జూబ్లీ హై స్కూల్ లో ఘనంగా ఎన్.సి.సి 'ఏ' సర్టిఫికెట్స్ ప్రధానోత్సవం

**వరంగల్ సిటీ, జూన్ 26(ప్రజాజ్యోతి):**
నగరంలోని అబ్బని కుంటలో గల ప్లాటినం జూబ్లీ హై స్కూల్ (అగ ఖాన్ ఎడ్యుకేషన్ సర్వీస్ ఇండియా) లో10(టి) బెటాలియన్ ఎన్ సి సి వరంగల్ వారి ఏ సర్టిఫికెట్స్ ప్రధానోత్సవం ఘనంగా జరిగింది. గురువారం ఉదయం అసెంబ్లీ సమయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రవి సునేహారే (టెన్ టీవీ ఏవో) పాల్గొని తన చేతులు మీదుగా ఎన్ సి సి విద్యార్థులకు %-%ఏ' సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా రవి సునిహరే మాట్లాడుతూ విద్యార్థులు ఎన్ సి సి లో చేరడం వలన వారు స్వీయ క్రమశిక్షణ, లీడర్షిప్ క్వాలిటీస్ కలిగి ఉంటారని మరియు జీవన నైపుణ్యాలను మెరుగుపరుచుకోవచ్చని తెలిపారు. వారి జీవితం సాఫీగా సాగుతుందని భవిష్యత్తులో విద్యార్థులు అభివృద్ధి పథంలో ప్రయాణిస్తారని తెలిపారు. విద్యార్థులను ఎన్సిసి లో చేర్పించినందుకు పాఠశాల ప్రిన్సిపల్ జగదీష్ పెచే ను ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ఉత్తమ్ చటర్జీ, ఎన్సిసి ఆఫీసర్ నవీన్ సన్, సెక్షన్ హెడ్ శ్రీ ప్రసన్న బిదురు, అడ్మిన్ ఆఫీస్ మేనేజర్ సాంబమూర్తి, అన్వర్, ఉపాధ్యాయ బృందం మరియు 1200మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




## భూపాలపల్లి అర్బన్ ప్రధాన కార్యదర్శిలుగా

# మనోహర్ రెడ్డి,జోరు కృష్ణ, శీలం రాజు ఎన్నిక





**భూపాలపల్లి టౌన్, ప్రజాజ్యోతి, జూన్ 26ః** గురువారం భూపాలపల్లి అర్బన్ బిజెపి అధ్యక్షులు గీస సంపత్ భూపాలపల్లి అర్బన్ ప్రధాన కార్యదర్శిలుగా కరివేద మనోహర్ రెడ్డి,జోరు కృష్ణ, శీలం రాజును ప్రకటించడం జరిగింది.ఈ సందర్భంగా కరివేద మనోహర్ రెడ్డి,జోరు కృష్ణ, శీలం రాజు వారు మాట్లాడుతూ మా పై నమ్మకంతో అర్బన్ ప్రధాన కార్యదర్శిలుగా బాధ్యతలు ఇచ్చినందుకు పార్టీ అభివృద్ధి కి మా వంతు కృషి చేస్తామని వారు అన్నారు.మా ఎన్నికకు సహకరించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు నిషిధ రెడ్డి గారికి బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి గారికి జిల్లా నాయకులుదొంగల రాజేందర్, బట్టురవి, అర్బన్ అధ్యక్షులుగీస సంపత్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాని అన్నారు.

# గురుకుల కళాశాలలో మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం

**వరంగల్ సిటీ, జూన్26(ప్రజాజ్యోతి):** వరంగల్ నగరంలోని రంగశాయిపేట ఆర్టీఓ జంక్షన్ వద్ద గలసాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ (వరంగల్ తూర్పు) కళాశాలలో గురువారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ మాణిక్యరేఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ స్వరూప రాణి, కానిస్టేబుళ్లు రజని, బాల్త రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించి వ్యాసరచన పోటీ పెట్టారు. అనంతరం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి మాదక ద్రవ్యాల వినియోగం, నివారణ



గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. వి రాధిక వైస్ ప్రిన్సిపల్ స్రవంతి ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ జడ్పీటీసి

**టేకుమట్ల జూన్ 26 ప్రజాజ్యోతి న్యూస్:** టేకుమట్ల మండలంలో ఎంపేడు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ వైస్ ఎంపీపీ సట్ల కొమురయ్య తల్లి సట్ల అమృతమ్మ అలాగే మాజీ సర్పంచ్ కొలిపాక రాజయ్య తండ్రి కొలిపాక దాసు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొల్లు సరోత్తంరెడ్డి తమ్ముడు బొల్లు శ్రీనివాస్ రెడ్డి మరణించగా వారి అంతిమయాత్రలో పాల్గొనినివాళులర్పించిన మాజీ జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి. కుటుంబం సభ్యులను పరామర్శించి మనోధర్యాన్ని కల్పించినారు.వారివెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి,కత్తి సంపత్,తోట గట్టయ్య,మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం, ఉపాధ్యక్షులు మోతే



రాజమౌళి,చిట్యాల మార్కెట్ కమిటీడైరెక్టర్ లింగంపెల్లి కిరణ్ రావు,తదితరులు పాలగొన్నారు.

# కేజీబీవి బాలికలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

**వాజేడు, జూన్ 26, (ప్రజాజ్యోతి):** వాజేడు మండలకేంద్రంలోని కేజీబీవి హాస్టల్ లో ఉండి చదువుతున్న బాలికలకు కాఫెడ్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన సదస్సును గురువారం ఏర్పాటుచేసి బాలికలకు అవగాహన కల్పించారు. ముఖ్య అతిథులుగా వాజేడు పీహెచ్సీ డాక్టర్ కొమరం మహేందర్ పాల్గొని మాట్లాడుతూ పాఠశాల పరిసరాలు, తరగతి గదులను, మరుగుదొడ్లు, ఇతర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దీని వలన విద్యార్థులకు ఆరోగ్యకరమైన అభ్యాస వాతావరణం ఏర్పడుతుందని, వ్యాధులు వ్యాపించే ప్రమాదం తగ్గుతుందని, పిల్లలు వ్యక్తిగత పరిశుభ్రతో ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకుంటారని, తరగతి గదులను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలని, డస్ట్ బిన్‌లను





ఉపయోగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ ఇంచార్జ్ సుజాత, కాఫెడ్ సంస్థ వాజేడు మండల కోఆర్డినేటర్ గొంది కామేష్, యానిమేటర్ లు కీసరి ప్రసాద్, సిహెచ్ రమాదేవి, పొడెం స్వరూప, భాస్కర్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా

**- ధర్నాను విజయవంతం చేయండి- టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఊటుకూరి అశోక్**

**వరంగల్ సిటీ, జూన్26 (ప్రజాజ్యోతి):** తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యను విధ్వంసం చేసే విధానాలను ప్రతిఘటిస్తూ సమస్యల పరిష్కారం కోసం జూన్ 27న హైదరాబాదులోని ఇందిరాపార్కు వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఊటుకూరి అశోక్ ఉపాధ్యాయులకు , విద్యాభిమానులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ధర్నా కరపత్రాలను ఆవిష్కరించినారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యా కార్పోరేటీకరణను ప్రోత్సహించే జాతీయ విద్యా విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించాలని, పాఠశాల విద్యా వ్యవస్థను ధ్వంసం చేసే విధానాన్ని మానుకోవాలని, కేంద్ర ప్రభుత్వం తన బడ్జెట్లో 10 శాతం రాష్ట్ర బడ్జెట్లో కనీసం 20 శాతం నిధులు విద్యకు కేటాయించాలని, రాష్ట్రంలో విదేశీ మరియు ప్రైవేటు విశ్వవిద్యాలయాలను అనుమతించకూడదని, రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సర్దుబాటు విషయంలో తెచ్చిన 25 జీవో నిబంధనలను రద్దు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలన్నింటినీ రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చాలని, నియోజకవర్గానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్ ప్రతిపాదన వెంటనే ఉపసంహరించుకోవాలని, ప్రభుత్వ





రంగంలో ఉన్న 30 వేల పాఠశాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలని, అన్ని ప్రాథమిక పాఠశాలలో ప్రమాణాలు గల పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టి అందుకు సుశిక్షితులైన ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేస్తూ ఈ ధర్నాను నిర్వహిస్తున్నామన్నారు. కావున ఉద్యోగ ఉపాధ్యాయులు, విద్యాభిమానులు, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరాచారి,ప్రవీణ్ కుమార్, సునీల్ కుమార్, మాధవి, జ్యోతి, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీలోకి భారీగా చేరికలు



**తొర్రూరు, జూన్ 26 ( ప్రజా జ్యోతి ):** తొర్రూరు పట్టణంలో బీజేపీ తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ ఆధ్వర్యంలో గురువారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రామోహన్ రెడ్డి సమక్షంలో టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ ల నుండి ఆయా పార్టీల కార్యకర్తలు బీజేపీ పార్టీ లో భారీగా చేరారు.స్థానిక సాయి నగర్ కు చెందిన బాలాజీ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు నర్కుటి సంతోష్ తో పాటుగా మహిళ అధ్యక్షురాలు నర్కూటి పద్మ సంతోష్, తూర్పాటి సతీష్, కార్యదర్శి తూర్పాటి రవళి ,కిన్నెరసాంబ, కిన్నెర సరిత, చార్ల ముత్యాలమ్మ ,యూత్ ప్రెసిడెంట్ చార్ల సాకేత్, తూర్పాటి సాయి, తూర్పాటి ప్రణీత్, తూర్పాటి విజయ్, నర్కుటి శీను , తదితరులు పార్టీలో చేరారు వారికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రాం మోహన్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ప్రపంచంలో నాలుగో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ గా ఆవిర్భవించింది అని తెలిపారు.నరేంద్ర మోడీ గారి నాయకత్వం పట్ల ఆకర్షితులై యువత పెద్ద ఎత్తున బీజేపీ పార్టీ లో చేరుతున్నారు అని, రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ పార్టీ విజయం కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు గాదె ్ంబాబు,పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ కుమార్, జిల్లా కార్యదర్శి కొలుపుల శంకర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పల్లె కుమార్,%ర్% మోర్చా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ నాయక్, తొర్రూరు రూరల్ మండల అధ్యక్షులు గట్టు రాంబాబు, జిల్లా %ర్% మోర్చ కార్యదర్శి రాజ్ కుమార్, అర్బన్ మండల ప్రధాన కార్యదర్శి పప్పు శెట్టి సంతోష్, ఉపాధ్యక్షులు నర్కుటి చలపతి రాజ్, నాయకులు సిహెచ్. విజయ్ కుమార్, గంధం రాజు,శివ,మెండిన్, సాయి ముకేష్,సునీల్, సాయి గణేష్, సతీష్, తూర్పటి సాంబ, రవళి, సంతోషి, కోటేష్, సుశాంత్, సరిత, తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూర్ మున్సిపల్ కమిషనర్ గా వక్కల్యాంసుందర్



**తొర్రూరు, జూన్ 26 ( ప్రజా జ్యోతి ):** తొర్రూరు మున్సిపల్ కమిషనర్ గా వక్కల శ్యాంసుందర్ గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. మున్సిపల్ ఉద్యోగులు సాదరంగా స్వాగతం పలికి బొకే ఇచ్చి శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వక్కాల శ్యాంసుందర్ మాట్లాడుతూ గతంలో మందమర్రి శానిటరీ ఇనస్పెక్టర్ గా విధులు నిర్వహించానని పదోన్నతిలో భాగంగా తొర్రూర్ మున్సిపల్ కమిషనర్ గా ప్రమోషన్ రావడం తో సంతోషంగా ఉందన్నారు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సహకారంతో పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని పట్టణ ప్రజలు కూడా మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కట్టస్వామి. జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ సమర?నం. సానిటరీ ఇన్స్పెక్టర్ కొమ్ము దేవేందర్. వార్డ్ ఆఫీసర్లు పట్టాభి. ప్రభాకర్. కనకరాజు. సుధాకర్. నవీన్. రాంబాయి. లావణ్య. రేణుక . ఉపేంద్ర శ్రీకాంత్ మీనేష్. రవీందర్. పవన్ కళ్యాణ్. బిల్ కలెక్టర్ లు వెంకట్రాం శంకర్. ప్రశాంత్ ఉపేందర్. మహేందర్. కరెంట్ సోమయ్య. శ్యామ్. జవాన్లు. వెంకన్న. మురళి మహేష్. నరసమ్మ.మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చూడాలి

**- నగర మేయర్ గుండు సుధారాణి**

**- కమిషనర్ తో కలసి మెప్మా విభాగానికి చెందిన పథకాల అమలుపై సమీక్ష**



**వరంగల్ సిటీ, జూన్26 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చూడాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో మెప్మా కు చెందిన కమ్యూనిటీ ఆర్గనైజర్(సిఒ) లతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి సమీక్షించారు. మెప్మా విభాగానికి సంబంధించిన అన్ని పథకాల పైన సమీక్ష నిర్వహణ క్రమంలో మేయర్ మాట్లాడుతూ ఎస్ హెచ్ జీ లకు నైపుణ్య శిక్షణ కేంద్రాలు ( స్కిల్ ట్రైనింగ్ సెంటర్స్) ద్వారా శిక్షణ అందించడంతో పాటు కొత్త స్వయం సహాయక సంఘాల (ఎస్ హెచ్ జీ) ఏర్పాటుకు సి ఓ లు చొరవ చూపడంతో పాటు వారికి బ్యాంకు లింకేజీ రుణాలు ఇప్పించడం, ఇందిరా మహిళ శక్తి రుణాల గ్రౌండింగ్ చేయించేలా చూడాలని, వికలాంగుల కోసం ప్రత్యేకంగా స్వయం సహాయక గ్రూపులు ఏర్పాటు చేయాలని అన్నారు. వీధి వ్యాపారుల (స్ట్రీట్ వేండర్స్) గ్రూప్ లను ఏర్పాటు చేయడంతో పాటు పీఎం విశ్వకర్మ పథకం అమలుకు సంబంధించి అర్హులైన లబ్ది దారులకు రుణాలు ఇప్పించాలని తెలిపారు. అమృత్ 2.0 లో భాగంగా ఎస్ హెచ్ జీ లకు చెరువు గట్ల వెంబడి మొక్కలు నాటి వాటిని సంరక్షించడానికి ఆర్థిక సహకారాన్ని అందించడం, టెక్స్ టైల్ పార్కులో ఉద్యోగాల కల్పన కోసం బల్దియా పరిధిలోని నాలుగు నియోజకవర్గాల్లో ప్రతి నియోజకవర్గానికి ఒక టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని రూ.20 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసి శిక్షణ అందించడం కోసం పెద్ద యంత్రాలను (జుక్ మిషన్స్) ఏర్పాటుచేసి శిక్షణ అందించడం, 35 సంవత్సరాల లోపు ఆసక్తి గల మహిళలకు టెక్స్ టైల్ పార్క్ లో ఉద్యోగ అవకాశాల కల్పనతో పాటు అందులోని శిక్షణ పొందుతూ ఉద్యోగం చేసేలా ఆసక్తి ఉన్న మహిళలు కూడా మెప్మా కార్యాలయం లో రిజిస్టర్ చేసుకునేలా చూడాలని మేయర్ సిఒ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ రాజేశ్వర్, టిఎంసి రమేష్, కమ్యూనిటీ ఆర్గనైజర్లు సకినాల రమేష్, ప్రవీణ్, సఫియా, శ్రీలత, గుండు రమ, సుజాత, శ్రీనివాసులు, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

**- మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్**



**గార్ల, జూన్ 26 ( ప్రజా జ్యోతి):** అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఆసరా పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇల్లందు నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ గార్ల ఎంపీడీవో కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు.ఎంపీడీవో మంగమ్మ కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలిగార్ల మండల టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరుపేదల ధర్నా అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఆసరా పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం ఎంపీడీవో గారికి వినతి పత్రం ఇవ్వడం గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలని, సీజనల్ వ్యాధులు సోకకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని, దోమల నివారణ చర్యలు తీసుకోవాలని, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శ్రీమతి హరిప్రియ నాయక్ గారి ఆధ్వర్యంలో గార్ల మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించి ఎంపీడీవో గారికి వినతి పత్రం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో గార్ల మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, మాజీ ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్, పట్టణ అధ్యక్షులు గాజుల గణేష్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఖదీర్ బాబా, మండల నాయకులు బుడిగ మురళి మరియు అన్ని పంచాయతీల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష,కార్యదర్శులు,మాజీ సర్పంచులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# భీమదేవరపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు



**భీమదేవరపల్లి, జూన్ 26 (ప్రజా జ్యోతి)** భీమదేవరపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు నిర్వహించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఈ మధ్యకాలంలో ఎన్నో అవినీతి ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఏసీబీ అధికారులు రైడ్ చేయడం సంచలనం గా మారింది. ఏసీబీ డి.ఎస్.పి సాంబయ్య కథనం ప్రకారం భీమదేవరపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో తనిఖీలు నిర్వహించగా డాక్యుమెంట్ రైటర్స్ వద్ద 96,800 రూపాయలు నలుగురి వద్ద దొరికినట్లు తెలిపారు. డీజీ ఉత్తర్వుల మేరకు తనిఖీలు నిర్వహించగా 2023.. 24 సంవత్సరం డాక్యుమెంట్లు కూడా కార్యాలయంలో దొరికినట్లు, చెల్లించాల్సిన ఫీజు కంటే అధిక మొత్తం వసూలు చేస్తున్నారని ఈ ఆకస్మిక తనిఖీల్లో బయటపడ్డట్లు డిఎస్పి తెలిపారు. డాక్యుమెంట్ల పైన కోడుభాషలో ఎవరి డాక్యుమెంట్లు అనే సింబల్ వేస్తున్నారని ఇది చట్ట విరుద్ధమని ఆయన అన్నారు. అనుమతి లేకుండా డాక్యుమెంట్ రైటర్లు కార్యాలయంలోనికి రావడం చట్టవిరుద్ధమని డిఎస్పి సాంబయ్య అన్నారు. ఇకనుండి ఎవరు లంచం అడిగిన టోల్ ఫ్రీ నెంబర్ 1 0 6 4 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని అన్నారు. ఈ తనిఖీల్లో ఏసీబీ , ఇన్స్పెక్టర్లు ఎల్ రాజు, ఎస్‌రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గణపురం గ్రామంలో వైద్య శిబిరం



**వాజేడు, జూన్ 26, (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల గణపురం గ్రామంలో వైద్యాధికారి కొమరం మహేందర్ ఆధ్వర్యంలో గురువారం ఇంటింటికి వైద్య సర్వే నిర్వహించి గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి 43 మంది రోగులను పరీక్షించి మందులను పంపిణీ చేశారు. అలాగే ఊరు మధ్యలోని కాలి ప్రదేశంలో వర్షపు నీరు పేరుకుపోయి ఉండడంతో పంచాయతీ సిబ్బందికి సమాచారం తెలిపి ఆయిల్ బాల్స్ ని నీటిలో వదిలారు. అలాగే ఆశ కార్యకర్తలకు ఫీవర్ సర్వే, గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. గ్రామంలోని ప్రజలకు పరిసరాల పరిశుభ్రత, దోమలు, ఈగల ద్వారా వ్యాపించు వ్యాధులపై అవగాహన కల్పించి, తీసుకోవసిన జాగ్రతల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కొమరం మహేందర్, హెల్త్ సూపర్వైజర్ కోటిరెడ్డి, హెచ్ వి వెంకటనర్సమ్మ, ఏఎన్ఎంలు సత్య నాగవేణి, ఛాయాదేవి, హెల్త్ అసిస్టెంట్ శేఖర్, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# తీగారాజుపల్లి గ్రామ మున్నూరుకాపు సంఘం అధ్యక్షులుగా సొలగుడి ప్రమోద్

**-అభినందించిన గ్రామస్తులు నాయకులు**



**సంగెం,జూన్26(ప్రజాజ్యోతి):** మండలంలోని తీగరాజుపల్లి గ్రామంలో మున్నూరుకాపు కుల సేవా సంఘం ఎన్నికల్లో నూతన అధ్యక్షునిగా సొలగుడి ప్రమోద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా రంగరాజు శ్యాంసుందర్,ప్రధాన కార్యదర్శిగా రంగరాజు మహేష్ చంద్ర సహాయ కార్యదర్శిగా సొలగుడి ప్రవీణ్ కోశాధికారిగా రామకృష్ణ గౌరవ సలహాదారులుగా రంగరాజు కృష్ణ,అడ్డూరి శ్యాంసుందర్,ఇందిర,వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ పాలకవర్గం ఎన్నిక

**అధ్యక్షులుగా అన్వర్ భాష**




**భీమదేవరపల్లి, జూన్ 26 (ప్రజా జ్యోతి):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మల్లారం గ్రామంలోని కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ నూతన పాలకవర్గం ఎన్నికను నిర్వహించినట్లు సూపర్వైజర్ వీరస్వామి తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన అధ్యక్షుడిగా అన్వర్ భాష, డైరెక్టర్లుగా నాగిళ్ల బాబు, నీలం సమ్మయ్య, పోలు మల్లయ్య, నీలం రాజయ్య, అన్నబోయిన బుగులయ్య, సెక్రటరీగా ఇట్టబోయిన తిరుపతి ఎన్నికైనట్లు పేర్కొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్న హైకోర్టు కీలక తీర్పు పట్ల హర్షం

**-బీజేపీ మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్.**



**బయ్యారం, , జూన్ 26. జూమ్ ఇన్ జర్నలిస్ట్:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం స్థానిక సంస్థల ఎన్నికలను సెప్టెంబర్ 30 వ తేదీ లోపున నిర్వహించాలని,రాష్ట్ర ప్రభుత్వాన్ని,రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశిస్తూ హైకోర్టు కీలక తీర్పును ఇవ్వడం పట్ల బీజేపీ బయ్యారం మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు.సుమారు 18 మాసాల నుండి స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో ఇటు కేంద్ర ప్రభుత్వ నిధులు సక్రమంగా రాక, గ్రామపంచాయతీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ నిధులు సరిపోక,పాలక వర్గాలు లేక గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మౌలిక వసతులు కరువై,గ్రామాల అభివృద్ధి కుంటుపడిందని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం కోర్టు తీర్పు గౌరవించి త్వరగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బయ్యారం బీజేపీ పార్టీ తరపున తుమ్మల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## చెరువులో నీళ్లు వృధా పట్టించుకోని నీటి పారుదల శాఖ అధికారులు



**కొత్తగూడ జూన్ 26 ప్రజాజ్యోతి:** కొత్తగూడ మండలం పోగులపల్లి గ్రామం లో ఉన్నటువంటి పెద్ద చెరువు తూము నుండి కురిసిన వర్షాలకు నీరు వృధాగా పోతున్నది సంబంధిత నీటిపారుదల శాఖ అధికారుల దృష్టికి తీసుకుపోయిన ఫలితం శూన్యం గ్రామంలోనే పెద్ద చెరువు సుమారుగా 600 ఎకరాల ఆయకట్టు భూమి కలదు. చెరువు తూము నుంచి పోయిన సంవత్సరం వర్షాకాలం నుండి నేటి వర్షాకాలం వరకు పలుమార్లు గ్రామ రైతులునీటిపారుదల శాఖఅధికారులదృష్టికితీసుకుపోయినప్పటికీ పెద్ద చెరువు తూము షటర్ మరమ్మత్తులు కానీ అలుగు లీకేజీలు గాని చేయించిన దాఖలాలు లేవు వర్షాలు పడడంతో వచ్చిన నీరు వచ్చినట్టుగా వృధాగా వెళ్లి పోతున్నవి ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇట్టి సమస్యను పరిష్కరించాలని గ్రామ రైతులు అధికారులను వేడుకుంటున్నారు.

## మోడల్ స్కూల్ విద్యార్థుల రక్షణ కొరకు బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలి

**-ప్రతి ఏటాఈ సమస్యపై నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వం**

**-విద్యార్థుల సమస్యలు అంటే ఇంత చిన్న చూపా పాలకవర్గాల నిర్లక్ష్య వైఖరి.**

**-ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బొంకూరి రాజు.**



**ఎల్కతుర్తి జూన్ 26 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థులకు శాపంగా మారిందని ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బొంకూరి రాజు అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ఇక్కడ మోడల్ స్కూల్ ఏర్పాటు చేసి దశాబ్ద కాలం పైగా అవుతున్నప్పటికీ ఎల్కతుర్తి మండల కేంద్రంలోని వివిధ గ్రామాల నుండి బస్సుల ద్వారా మోడల్ స్కూల్ కు వచ్చే విద్యార్థులు స్కూల్ సమీపంలోని మెయిన్ రోడ్డు వద్ద ఎల్కతుర్తి నుండి ముల్కనూర్ వెళ్లే మార్గమధ్యలో వెయిట్ చేయవలసి వస్తుంది ఆ సమయంలో వర్షం వచ్చిన ఎండ తీవ్రత ఉన్న బస్సు వచ్చేవరకు చాలా ఇబ్బందులు పడుతున్నారు భారీగా కురిసే వర్షానికి విద్యార్థులు చుట్టుప్రక్కల చెట్ల కిందికి వెళ్లడం వలన చెట్ల కొమ్మలు విరిగి భయభ్రాంతులకు గురైన సందర్భాలు ఉన్నాయి బ్యాగులు పుస్తకాలు తడిసిపోవడం వలన విద్యార్థులు ఆవేదనకు గురవుతున్నారు విద్యార్థుల సౌకర్యార్థం బస్సు షెల్టర్ నిర్మించాలని ప్రతి ఏటా ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన పాలకవర్గాలు నిర్లక్ష్య వైఖరి వహిస్తున్నారు అని అన్నారు ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తక్షణమే స్పందించి విద్యార్థుల సౌకర్యార్థం బస్ షెల్టర్ ను నిర్మించాలి అదేవిధంగా మెయిన్ రోడ్ నుండి స్కూల్ వరకు సిసి రోడ్డు నిర్మించాలి అని బొంకూరి రాజు డిమాండ్ చేశారు.

## సెయింట్ థామస్ ఆల్టిట్యూడ్ హైస్కూల్లో డ్రగ్స్ అవగాహన ర్యాలీ

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న సీఐ పులి రమేష్ ఎస్సై ప్రవీణ్ కుమార్.**

**విద్యార్థులు శ్రద్ధతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి**



**ఎల్కతుర్తి జూన్ 26 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలో సెయింట్ థామస్ ఆటిట్యూడ్ హైస్కూల్లో డ్రగ్స్ మాదక ద్రవ్యాల నుండి వచ్చేటి చెడు ప్రభావాలపై అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిఐ పులిరమేష్పాల్గొని విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై ఉపన్యాసం ఇచ్చారు మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితం నాశనం చేసుకోవద్దని సీఐ పులి రమేష్ విద్యార్థులకు సూచించారు, బాగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరాలన్నారు మత్తు పదార్థాలు తాత్కాలికంగా ఆనందం పొందవచ్చేమో కానీ జీవితంలో విలువైన భవిష్యత్తును కోల్పోవడం జరుగుతుందని సీఐ పులి రమేష్ అన్నారు. గంజాయి డ్రగ్స్ గుట్కాలాంటి వాటిని పాఠశాల ఆవరణలో పూర్తిగా నిషేధించి ప్రశాంతమైన వాతావరణం కలిగిన విద్యాలయాలుగా తీర్చి దిద్దడానికి ఉపాధ్యాయుల కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ పులి రమేష్ ఎస్సై ప్రవీణ్ కుమార్ పాఠశాల ప్రిన్సిపల్ నవీన్ వ్యాయామ ఉపాధ్యాయులు తిరుపతి, కృష్ణ ఉపాధ్యాయురాలు రాజేశ్వరి కావ్య అనూష పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ అడ్మిషన్స్ ప్రారంభం

**బయ్యారం, జూన్ 26. ప్రజా జ్యోతి:** 2025 -26 విద్యా సంవత్సరంలో బడి మానేసిన వారికి అదే విధంగా 10వ తరగతిలో డ్రాప్ అవుట్ అయినటువంటి విద్యార్థిని విద్యార్థులకు మరొక సువర్ణ అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది.ఇందులో భాగంగా ఎవరైతే బాడీ మానేసిన విద్యార్థిని విద్యార్థులు ఉన్నారో వారందరూ కూడా ఈ యొక్క అవకాశాన్ని ఉపయోగించుకొని ఓపెన్ స్కూల్ ద్వారా పదవ తరగతి, ఇంటర్మీడియట్ చదివి ఉత్తీర్ణులు కావడానికి మంచి సువర్ణ అవకాశం రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం జరిగింది.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తప్పకుండా బయ్యారం మండలం,ఇతర ప్రాంతాలలో నుండి మారుమూల ప్రాంతాల్లో ఉన్నటువంటి విద్యార్థిని విద్యార్థులు కూడా సద్వినియోగం చేసుకోవాలని అసిస్టెంట్ కో ఆర్డినేటర్ కె.బిక్షం గౌడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బయ్యారం వారు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఉచిత ఇసుక.

**-తహశీల్దార్ నాగరాజు.**



**బయ్యారం,, జూన్ 26. ప్రజా జ్యోతి:**మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఇందిరమ్మ ఇళ్లకు ఉచితంగా ఇసుక రవాణా చేసుకొనుటకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.కావున ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసిన వారికి చిన్న గూడూరు మండలం నుంచి ఇసుక తెచ్చుకొనుటకు అనుమతులు ఇవ్వబడును, కావున మండలంలోని కార్యదర్శులు అందరు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించిన లబ్ధిదారుల యొక్క పేర్లతో, ఏఈ హౌసింగ్ యొక్క సంతకంతో, ట్రాక్టర్ నెంబర్లతో తాహశీల్దార్ బయ్యారం ఆఫీస్ కి లెటర్ ఇచ్చిన ఎడల,వారికి చిన్న గూడూరు మండలం నుంచి ఇసుక తోలుకొనుటకు కూపన్ల కొరకు తాహశీల్దార్ చిన్నగూడూరు వారికి లెటర్ ఇవ్వడం జరుగుతుందని కావున పంచాయతీ కార్యదర్శులు అందరూ లబ్ధిదారులకు తెలియజేసి ఇట్టి అవకాశాన్ని వినియోగించుకొనుటకు అందరికీ అవగాహన కల్పించాలని, ట్రాక్టర్ కిరాయి,ఇసుక లోడింగ్ ఖర్చులు లబ్ధిదారుడే చెల్లించాలని వారు తెలిపారు.

## నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ ద్వారా ఉపాధి అవకాశాలు



**మహాముత్తారం,జూన్ 26. ప్రజాజ్యోతి:** మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల నిమ్మగూడెం ప్రధానోపాధ్యాయులు పాపయ్య ఆధ్వర్యంలో మండల విద్యాధికారి మండల రవీందర్ రెడ్డి సమక్షంలో నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ సభ్యుడు మండల సూపర్వైజర్ తేమర్ పాషా మాట్లాడుతూ నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ ద్వారా మహాముత్తారం మండలంలోని 24 గ్రామ పంచాయతీల నుండి కొన్ని గ్రామాలను ఎన్నుకొని గ్రామాల వారిగా సోలార్ సిస్టమ్ మరియు వాటర్ ప్లాంటేషన్ పాఠశాలలకు టాయిలెట్స్ రిపేర్ స్మార్ట్ టీవీ స్పోర్ట్స్ మెటీరియల్ ఇంకా ప్రధాన సమస్యలు ఉంటే వాటికి మహిళలకు మహిళ జీవన ఉపాధి కింద ఉపాధి కల్పించడం జరుగుతుంది. గతంలో సేమ్ ఫౌండేషన్ ద్వారా భూపాలపల్లి మండల్లోని వివిధ గ్రామాలను ఎన్నుకొని అక్కడ డెవలప్ చేయడం జరిగిందని గుర్తు చేశారు.మహాముత్తారం మండలంను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని మండలంలోని కొన్ని గ్రామాలను తీసుకొని ఆ గ్రామంలో అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని వివరించారు. పై విషయాలపై మాట్లాడడానికి నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ సభ్యులు ఢిల్లీ నుండి నేడు మహ ముత్తారం మండలం ఎంపీడీవో ఆఫీస్ యందు సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో ఎమ్మార్వో ఎంపీడీవో ఎంఈఓ ఏవో లతో ఢిల్లీ నుండి వచ్చిన ప్రతినిధులు సమావేశం అయ్యి చర్చిస్తారు.రైతులకు ప్రధానంగా సేంద్రియ వ్యవసాయము గురించి అవగాహన కలిగించడం లాంటి కార్యక్రమాలు ఆర్గనైషనల్ ఫౌండేషన్ ద్వారా చేయడం జరుగుతుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో జి అనిల్ కోర్స్ ఆర్గనైజర్ పాఠశాల ఉపాధ్యాయులు రవీందర్ రాజేందర్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ.

### భాష బోయిన రవి మరణించడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు.

### టీపీసీసీ ఎస్సీ సెల్ మాజీ జాయింట్ కన్వీనర్ దొంత రమేష్.



**ఎల్కతుర్తి జూన్ 26 (ప్రజా జ్యోతి):**
ఎల్కతుర్తి మండలంలోని సూరార గ్రామానికి చెందిన భాష బోయిన రవి రోడ్డు ప్రమాదంలో అకస్మాత్తుగా మరణించిన వార్త తెలుసుకున్న టిపిసిసి ఎస్సీ సెల్ మాజీ జాయింట్ కన్వీనర్ దొంత రమేష్ సూరారం గ్రామం లోని భాష బోయిన రవి కుటుంబాన్ని పరామర్శించి వారి చిత్రపటానికి పూలమాలతో ఘనమైన శ్రద్ధాంజలి ఘటించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.భాష బోయిన రవి లాంటి కాంగ్రెస్ కార్యకర్త మరణించడం పార్టీకి తీరని లోటు అని అన్నారు వారి కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని మరణించిన రవి ఆత్మకు శాంతి కలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లూరి వేణు,కుర్ర ప్రకాష్, పులిని సంపత్, డాక్టర్ లక్ష్మీనారాయణ,ఎస్ కే సమీర్,ధోని గోపు, శ్రీశైలం,తదితరులు వారితో పాల్గొన్నారు.

## నేటి నుండి పాలిసెట్-2025 ధ్రువపత్రాల పరిశీలన



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి,జూన్ 26:** మూడు సంవత్సరాల పాలిటెక్నిక్ కోర్సులో ప్రవేశాలకు నిర్వహించిన పాలీసెట్- 2025 అర్హత పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల ధ్రువపత్రాల పరిశీలనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పాలిసెట్ 20 25 సమన్వయకర్త, భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ. రమణరావు తెలిపారు. జూన్ 27, 28,29 తేదీలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించే దృవపత్రాల పరిశీలనకు హాజరయ్యే విద్యార్థులు, ముందుగా పాలిసెట్ వారు సూచించిన వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో స్లాట్ బుక్ చేసుకొని నిర్ణీత సమయంలో అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో మరియు రెండు జిరాక్స్ కాపీలను తీసుకొని కళాశాలలో హాజరుకావాలని సూచించారు.

## మాదక ద్రవ్యాల పై అవగాహనా సదస్సు..




**పరకాల జూన్ 26 (ప్రజా జ్యోతి) :**
పరకాల ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఎక్సైజ్ సీఐ తాతాజీ అధ్యక్షతనఅంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పరకాల ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని దామెర మండలం కేర్ ఫార్మసీ కాలేజీ లో మాదక ద్రవ్యాల దుర్వినియోగం పై అవగాహన సదస్సు నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమం లోఎక్సైజ్ సీఐ చాతాజీ ఎస్సై జ్యోతి. సిబ్బంది లక్ష్మణాచారి. సమ్మయ్య.విజయ్ కుమార్ కేర్ ఫార్మసీ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ రవికృష్ణ అధ్యాపకులు శ్రీ రమ్య స్వాతి కీర్తి నాగరాజు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గట్ల నర్సింగాపూర్ విద్యార్థినికి ఉపన్యాస పోటీలలో ప్రథమ బహుమతి

**భీమదేవరపల్లి ,జూన్ 26 ( ప్రజా జ్యోతి):**
గత నర్సింగాపూర్ పాఠశాల విద్యార్థినికి ఉపన్యాస పోటీలలో ప్రథమ బహుమతి లభించినట్లు పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. అంతర్జాతీయ డ్రగ్స్ నిర్మూలన సందర్భంగా గురువారము , హనుమకొండ లోని కాకతీయ యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ సమావేశపు గదిలో ఆంటీ డ్రగ్ అవేర్నెస్ ప్రోగ్రాం జరిగింది. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా కోర్టు న్యాయమూర్తి డాక్టర్ పట్టాభిరాం, కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రతాపరెడ్డి, పలువురు ముఖ్య అతిథులుగా విచ్చేసి ఈ కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఎన్ఎస్ఎస్ కాకతీయ యూనివర్సిటీ హనుమకొండ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో జరిగింది. తెలంగాణ ప్రభుత్వం ఈ ఆంటీ డ్రగ్ అవేర్నెస్ ప్రోగ్రాంను తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా అనేక కార్యక్రమాలు చేసి, తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్ ఫ్రీ రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం భావిస్తూ ఉంది. అందులో భాగంగానే కాకతీయ యూనివర్సిటీ సెనేట్ హాల్లో జరిగినటువంటి ఈ యాంటీ డ్రగ్ అవేర్నెస్ కార్యక్రమంలో యూనివర్సిటీ సంబంధించినటువంటి అనేకమంది యువతి యువకులు ,హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులందరూ , తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చి దిద్దుదామని ప్రతిజ్ఞ చేసి, అనేక కాంపిటీషన్లలో పాల్గొన్నారు. అందులో యాంటీ డ్రగ్ అవేర్నెస్



ఎలక్యూషన్ కాంపిటీషన్లో 25 హైస్కూల్ విద్యార్థులు పాల్గొనగా అందులో భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని బొంతల సృజన పదవ తరగతి, ప్రథమ బహుమతి గెలుచుకొని అతిథుల యొక్క మన్ననలు పొందారు. ఈ సందర్భంగా గట్ల నర్సింగాపూర్ విద్యార్థిని బి సృజన జిల్లా జడ్జ్ డాక్టర్ పట్టాభిరామ్, కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రతాపరెడ్డి చేతులమీదుగా బహుమతి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంగ్లీష్ ఉపాధ్యాయులు కామారపు శ్రీనివాస్, తెలుగు ఉపాధ్యాయిని రాధిక, పాల్గొన్నారు. విద్యార్థినికి జిల్లాస్థాయిలో బహుమతి వచ్చిన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అవధానుల భాగ్యలక్ష్మి , ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని యొక్క తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

## భద్రకాళీ శాకాంబరీ ప్రారంభోత్సవంలో కుడా చైర్మన్





**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూన్ 26, (ప్రజా జ్యోతి):**
ఓరుగల్లు ప్రజల ఇలవేల్పు దైవం.. భక్తుల కొంగు బంగారంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళి అమ్మవారి జూన్ 26 నుండి జులై 10 వరకు జరుగు శాకాంబరి నవరాత్రి మహోత్సవాలను గురువారం రోజు వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, ముఖ్య అతిధిగా పాల్గొని దేవాదాయ శాఖ అధికారులు, అర్చకుల సమక్షంలో జ్యోతి ప్రజ్వలన చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కొత్తగా నియమకమైన ధర్మకర్తల మండలి కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి శేషు,అసిస్టెంట్ కమిషనర్ కార్యనిర్వాహణ అధికారి కే. శేషు భారతి, ధర్మకర్తల మండలి చైర్మన్ డాక్టర్ బి.శివ సుబ్రహ్మణ్యం, మండలి సభ్యులు తోనుపూరి వీరన్న, కటకం రాములు గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, తొగరు క్రాంతి, బింగి సతీష్, మోత్కూరు మయూరి, గాండ్ల స్రవంతి, నార్ల సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలను అందించాలి

### - జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ - పోచమ్మ కుంటలో ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ



**హనుమకొండ జిల్లా ప్రతినిధి జూన్ 26, (ప్రజా జ్యోతి):**
ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ పోచమ్మ కుంటలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని ఓపి విభాగం, వ్యాక్సిన్ రూమ్, ఆపరేషన్ థియేటర్, ఫార్మసీ, ల్యాబ్ ని కలెక్టర్ పరిశీలించి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేశారు. ప్రతిరోజు ఎంతమంది ఓపి సేవలకు వస్తుంటారని వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ లో పరీక్షలు నిర్వహిస్తున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. ఫార్మసీలో ఉన్న మందులను పరిశీలించి, ఇండెంట్ నమోదును ఏ విధంగా చేస్తున్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పట్టణ ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవల నిమిత్తం వచ్చిన పేషంట్స్ తో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ దీప్తి, డెమో అధికారి అశోక్ రెడ్డి, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



# నివాళులర్పించిన దొమ్మాటి



పరకాల, జూన్ 26, (ప్రజా జ్యోతి)

పరకాల మండలం మలకపేట గ్రామంలో పాలకుర్తి సుదర్శన్ తల్లి కనకమ్మ అకాల మరణం చెందగా కనకమ్మ పార్థివదేహానికి పూలమాల ులవేసి, నివాళులు అర్పించి, వారి కుటుంబాన్ని పరామర్శించిన టిపిసిసి మాజీ ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య. వారి వెంట పరకాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బొజ్జం రమేష్, పరకాల మాజీ కౌన్సిలర్స్ మడికొండ సంపత్ కుమార్, పసుల రమేష్, మాజీ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్. మడికొండ శ్రీను, నాయకులు బొచ్చు చందర్, ఒంటెరు రామూర్తి, పాలకుర్తి శ్రీను, బొచ్చు రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ నాయకుల చేదోడు

రామగిరి, జూన్ 26 (ప్రజాజ్యోతి) :

మండలంలోని లద్నాపూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మల్లంపల్లి రాయమల్లు, కటికలపెల్లి సారక్క కుటుంబాలకు తగిన సాంత్వన కల్పించే క్రమంలో, రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు 50 కిలోల చొప్పున బియ్యాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు గురువారం అందజేశారు. పేద ప్రజల పట్ల మానవతా దృక్పథంతో స్పందించిన మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ, స్థానిక నాయకులు ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. జిల్లా సీనియర్ నాయకులు వనం రామచందర్ రావు, రామగిరి మండల అధ్యక్షుడు రొడ్డ బాపు, గ్రామ శాఖ అధ్యక్షుడు తోగరి చంద్రయ్య, యూత్ అధ్యక్షుడు అద్దూరి శ్రీకాంత్ నాయకులు అద్దూరి ప్రవీణ్, పోట్ల శ్రీనివాస్, వేముల సత్యం, కరుపాక సదానందం, ఈరాగోణి రాజు, రామిండ్ల మనోహర్, రామిండ్ల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## క్లిష్టమైన శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేసిన వైద్య బృందానికి అభినందనలు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), జూన్ – 26:

క్లిష్టమైన శస్త్ర చికిత్సలను విజయవంతంగా జిల్లా ఆసుపత్రిలో నిర్వహించినందుకు గాను వైద్య బృందాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందిస్తూ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ముత్తారం మండలానికి చెందిన నెలలు నిండిన ఒక గర్భిణీ మహిళ పురుటి నొప్పులతో మంథని ప్రభుత్వ ఆసుపత్రి కి వెళ్లడం జరిగింది, అక్కడ ప్లేటిలెట్స్ చాలా తక్కువగా ఉండడము తో అక్కడి నుండి పెద్దపల్లి మాత శిశు ఆసుపత్రికి పంపడం జరిగింది. సదరు మహిళ జూన్ 25న రాత్రి 11.30 మాతా శిశు ఆసుపత్రి, పెద్దపల్లి లో అడ్మిట్ అయ్యారని తెలిపారు. పేషెంట్ కు రొటీన్ బ్లడ్ టెస్టు చేసినప్పుడు ప్లేటిలెట్స్ కౌంట్ చాలా తక్కువగా 58,000 వున్నాయని, ఈ ప్లేటిలెట్స్ సాధారణ కౌంట్ 1.5 లక్షల నుండి 4.5 లక్షల వరకు ఉండాలి. ఈ పేషెంట్ ను డా. అనసూయ సమగ్రంగా పరిశీలించి ప్లేటిలెట్స్ తక్కువగా ఉండడం వల్ల కలిగే రిస్క్ ల గురుంచి కౌన్సిలింగ్ నిర్వహించి జూన్ 26న ఉదయం 7 గంటల 15 నిమిషాలకు శస్త్ర చికిత్స నిర్వహించి డెలివరీ చేయడము జరిగిందని , తల్లి, బిడ్డ ఇద్దరు సురక్షితంగా వున్నారని తెలిపారు. పేషెంటకు ప్లేటిలెట్స్ ఎక్కించడం జరిగింది. ఇంత క్లిష్ట మైన సర్జరీ ని విజయవంతంగా నిర్వహించిన వైద్యుల బృందం డా. అనసూయ, డా. రామం, మెడికల్ సూపరింటెండెంట్ డా. శ్రీధర్ థియేటర్ సిబ్బందిని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. క్లిష్టమైన శస్త్ర చికిత్సలను పెద్దపల్లి మాత శిశు ఆసుపత్రిలో సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, డెలివరీ కోసం వచ్చిన పేషెంట్ కు అడ్మిషన్ నుంచి నాణ్యమైన వైద్యం, ఆహ్లాదకరమైన వాతావరణం, కావలిసిన మందులు, అవసరమైన అన్ని రకాల పరీక్షలు, వీటితో పాటు అదనంగా టిఫ్ఫా స్కాన్ సేవలు, 2 డి ఎకో సేవలు , నవ జాత శిశు ప్రత్యేక సేవలు పెద్దపల్లి మాత శిశు ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని, పెద్దపల్లి జిల్లా ప్రజలు ఈ సేవలు వినియోగించు కోగలరని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# రైతులు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి : పరకాల ఎమ్మెల్యే రేవూరి






పరకాల, జూన్ 26, (ప్రజా జ్యోతి)

గురువారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సేంద్రియ మరియు ప్రకృతి వ్యవసాయం పై రైతు అవగాహన సదస్సులో నిర్వహించిన కార్యక్రమంలో అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు పలు సూచనలు సలహాలు అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా రైతులు మారాలని అన్నారు.తరతరా లుగా వస్తున్న సంస్కృతి వ్యవసాయం అని, దేశ వ్యవసాయ రంగం ప్రపంచానికే అగ్రస్థానం అని అన్నారు. ప్రపంచ మార్కెట్లో పోటీపడి రైతులు పంటలు పండించినప్పుడే దేశం ఉన్నత స్థాయికి ఎదుగుతుందని, రైతులు గౌరవంగా జీవించగలుగుతారన్నారు. పిఏసిఎస్ లో వ్యాపార దృక్పథం పోయి రైతు శ్రేయస్సుకు పనిచేసినప్పుడే రైతులు అభివృద్ధికి కృషి చేసిన వారు అవుతారన్నారు. సేంద్రీయ పంట వ్యవసాయ విధానాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, మండలానికి 125 మంది రైతులు ఎంపిక చేసి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం దేశం అభివృద్ధి సాధ్యమని అన్నారు. రాష్ట్ర ఆదాయం 34% రైతుల నుండే వస్తుందని, రైతుల ఆదాయం పెరిగితేనే రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం పెరుగుతుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతాంగా అభివృద్ధికి కృషిచేస్తుందన్నారు.

# యాదవ సంఘం నూతన కమిటీ ఎన్నిక

### - నూతన కమిటీకి ఘన సన్మానం - ముఖ్యఅతిథిగా పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ సుష్మ





పరకాల జూన్ 26 (ప్రజాజ్యోతి) :

పరకాల పురపాలక సంఘంలో విలీన గ్రామమైన సీతారాంపురం గ్రామ యాదవ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. యాదవ సంఘం అధ్యక్షులుగా ఓదెల ఐలి కొమురు .ఉపాధ్యక్షులుగా ఉడుత విజయకుమార్. ప్రధాన కార్యదర్శిగా ఉడుత మహేందర్. డైరెక్టర్స్ ఇష్టబోయిన ఐలిమల్లు. ఉడుత లింగమూర్తి. ఓదెల శ్రీను. ఇష్టబోయిన హరీష్. లను యాదవ కులస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

సీతారాంపురంలో గురువారం యాదవ సంఘం కార్యాలయంలో యాదవ కులస్తులు మరియు సీతారాంపురం గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరకాల మున్సిపల్ కమిషనర్ సుష్మ హాజరయ్యారు. నూతనంగా ఎన్నికైన యాదవ సంఘం కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు. కమిషనర్ సుష్మ యాదవ సంఘం కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ యాదవ కులస్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని సంఘాన్ని బలోపేతం చేయడానికి తోడ్పడతామని అన్నారు ఈ కార్యక్రమానికి సీతారాంపురం ప్రజాప్రతినిధులు మాదారం సొసైటీ చైర్మన్ నల్లెల్ల లింగమూర్తి.. గ్రామ మాజీ సర్పంచ్ బుర్ర రాజమౌళి. మాజీ కౌన్సిలర్లు దామెర మొగిలి. అడప రాము. నల్లెల్ల అనిల్ కుమార్. నల్లెల్ల ఎల్ల స్వామి. మరియు యాదవ సంఘ సభ్యులు సీతారాంపురం గ్రామస్తులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన తిప్పరాజు రమేష్



సుల్తానాబాద్ జూన్ 26 (ప్రజా జ్యోతి):

సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ గా వనపర్తి జిల్లా మీర్ పేట్ నుండి వచ్చిన తిప్పరాజు రమేష్ బాధ్యతలు స్వీకరించారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో తన ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. మేనేజర్ సంబంధిత ధ్రువీకరణ పత్రాలు అందించి సంతకాలు సేకరించారు. గతంలో సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహించిన మమ్మద్ నియాజ్ బదిలీపై వెళ్లడంతో మీర్ పేట నుండి వచ్చిన రమేష్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ, గతంలో మీరు పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో సానిటరీ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించి పదోన్నతి పై సుల్తానాబాద్ మున్సిపల్ లో కమిషనర్ గా బాధ్యతలు చేపట్టారని తెలిపారు. పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ చింతకుంట విజయ రమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, మున్సిపల్ ప్రత్యేక అధికారిని అదనపు కలెక్టర్ అరుణ శ్రీ ల సహకారంతో మున్సిపల్ లోని సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ కు కార్యాలయ సిబ్బంది పుష్ప గుచ్చాలు అందించి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.